ఎల్పీజీతో ఇస్త్రీ చేద్దామా?

సమయం, ఖర్చు ఆదా చేయనున్న సరికొత్త ఐరన్ బాక్స్



- బొగ్గుతో శ్రమపడే కార్మికులకు ఊరట
- ఆదాయం పెరుగుదలకు దోహదం
- ఇతర రాష్ట్రాల్లో పెరిగిన వాడకం
- నగరవాసులకు పరిచయం చేసేందుకు రోటరీ క్లబ్ కృషి


ఎల్పీజీ బాక్స్‌తో ఇస్త్రీ చేస్తున్న కార్మికుడు

ఎర్రగడ్డ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బొగ్గును మండించి.. ఇస్త్రీపెట్టె వేడెక్కే వరకూ వేచి ఉండి, ఇస్త్రీ చేయాలంటే కార్మికులకు శ్రమతో పాటు, సమయం కూడా వృథా అవుతుంది. బొగ్గుతో వచ్చే పొగతో అనారోగ్యానికీ ఆస్కారం ఉంది. వీటికి చెక్ పెడుతూ ఎల్పీజీ ఇస్త్రీపెట్టెలు వాడుకలోకి వస్తున్నాయి. బొగ్గు ఇస్త్రీపెట్టెలో బొగ్గు మండించి వేడెక్కడానికి దాదాపు గంట నుంచి రెండు గంటల సమయం పడుతుంది. ఎల్పీజీలో కేవలం రెండు నిమిషాలకే ఐరన్ బాక్స్ వేడెక్కుతుంది. బొగ్గు ఖరీదు కన్నా ఎల్పీజీ ఖర్చే తక్కువ. దీంతో కార్మికుల ఆదాయం కూడా పెరుగుతుంది. బొగ్గు పొగ వల్ల కార్మికులకు కలిగే దుష్పరిణామాలూ ఉత్పన్నం కావు. బొగ్గుతో ఇస్త్రీ చేసే కార్మికులకు ఉపశమనంగా ఎల్పీజీ ఐరన్ బాక్స్‌లను పరిచయం చేయడానికి రోటరీ క్లబ్ కృషి చేస్తోంది. ఎల్పీజీ ఐరన్ బాక్స్‌తో గల లాభాలను కార్మికులను తెలియజేస్తోంది.

ఎన్నో లాభాలు

బొగ్గుల ఇస్త్రీపెట్టె బరువు సుమారు 10.5 కేజీలు ఉంటుంది. కానీ ఎల్పీజీ బాక్స్ 6.5 కేజీలు మాత్రమే. అధిక బరువు ఉండే బొగ్గు ఇస్త్రీపెట్టె వల్ల కార్మికులు చేతి కండరాలు, కీళ్లనొప్పులతో బాధపడతారు. బొగ్గులపెట్టే కిలో బొగ్గుతో ఆరు గంటలు పనిచేస్తే, కిలో ఎల్పీజీతో ఈ ఐరన్ బాక్స్ మూడు రోజుల వరకు పని చేస్తుంది. రోజుకు 8 నుంచి 10 గంటల వరకు కరెంట్ ఐరన్‌బాక్స్‌తో ఇస్త్రీ చేస్తే నెలకు సుమారు రూ. 8,000 నుంచి 10,000 వరకు బిల్లు వస్తుంది. కరెంటు బాక్స్‌తో ఒక ప్యాంటు ఇస్త్రీకి మూడు రూపాయలు ఖర్చు రాగా, బొగ్గుల బాక్స్‌తో రూ.1.35 అవుతుంది. ఎల్పీజీతో కేవలం 55 పైసలు మాత్రమే ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. బొగ్గుల ఇస్త్రీపెట్టెతో నెలకు రూ.2,500 ఖర్చు వస్తే, ఎల్పీజీకి కేవలం రూ. 800 మాత్రమే ఖర్చు అవుతుంది. దీంతో కార్మికుడికి సుమారు రూ.1,700 లాభం ఉంటుంది. ఒక్కసారి బొగ్గును మండిస్తే, పని ఉన్నా లేకపోయినా అది కాలిపోతూ ఇంధనం వృథా అవుతుంది. కానీ, గ్యాస్ స్టౌను ఆఫ్ చేసినట్లు ఎల్పీజీని కూడా ఆఫ్ చేసుకోవచ్చు. బొగ్గుల పెట్టె ద్వారా ఉత్పన్నమయ్యే కార్బన్ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతింటాయి. ఎల్పీజీతో కార్బన్ చాలా తక్కువగా విడుదలవుతుంది. కాబట్టి అలాంటి సమస్యలు ఉండవు.

కేవలం రెండు నిమిషాల్లో వేడెక్కుతుంది



బొగ్గుతో ఇస్త్రీ పెట్టె వేడెక్కాలంటే రెండు గంటలు వేచి ఉండే వాళ్లం. ఎల్పీజీ ఐరన్ బాక్స్ కేవలం రెండు నిమిషాల్లోనే వేడెక్కుతుంది. సమయం, డబ్బు ఆదా అవుతున్నాయి.

\- ధర్మ, పాండురంగ నగర్

ఎల్పీజీ బాక్స్‌లను వాడుకలోకి తేవడానికి కృషి



బొగ్గు ఇస్త్రీపెట్టెతో కష్టాలు పడుతున్న కార్మికులకు ఊరటగా ఎల్పీజీ ఐరన్ బాక్సులను వాడుకలోకి తేవడానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే చాలా మంది కార్మికులకు ఈ ఐరన్ బాక్స్‌లను అందజేశాం. మహిళా ఇస్త్రీ కార్మికులు 50 మంది కలిసి ముందుకు వస్తే వారికి సబ్సిడీ ద్వారా అందజేస్తాం. వివరాలకు 7729070809 నంబర్(రోటరీ క్లబ్, హైదరాబాద్)ను సంప్రదించవచ్చు.

\- ఏ మోహన వంశీ, రోటరీ క్లబ్, జిల్లా అసిస్టెంట్ గవర్నర్



- కాంగ్రెస్‌లో చేరిక

కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బోరబండకు చెందిన మహిళలు - బోరబండ, ఆంధ్రజ్యోతి

అసాంఘిక శక్తులపై చర్యలు తీసుకోండి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రెహ్మత్‌నగర్ డివిజన్‌లోని ప్లేగ్రౌండ్‌లో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని, తక్షణమే స్పందించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పశ్చిమ మండల డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లోని ప్లేగ్రౌండ్‌ను రాత్రి 10దాటితే ఓపెన్ బార్‌గా మార్చేస్తున్నారని ఆరోపించారు. కొందరు మద్యం, గంజాయి తాగుతూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని, ఇక్కడ రాత్రివేళ పోకిరీలు చేరకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు.


విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తున్న విదేశీ విశ్వవిద్యాలయం ప్రతినిధి

అమెరికా విద్యావకాశాలపై ఎడ్యుకేషన్ ఫెయిర్

బంజారాహిల్స్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): అమెరికాలో విద్యనభ్యసించాలనుకునే విద్యార్థులకు అనుమానాల నివృత్తి, అక్కడి విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల గురించి వివరించేందుకు టెక్సాస్ రివ్యూ ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్‌లో యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ జరిగింది. యూఎస్ఏకు చెందిన 35కు పైగా ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల ప్రతినిధులు సుమారు 500 మంది విద్యార్థులకు తాము అందించే కోర్సులపై అవగాహన కల్పించారు. టెక్సాస్ రివ్యూ సీఈఓ రాజేష్ దాసరి మాట్లాడుతూ ప్రతి యేటా వివిధ దేశాల ఎడ్యుకేషన్ ఫెయిర్‌లు పెట్టి సుమారు 4వేల మందిని విదేశాలకు పంపించి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం ఇప్పిస్తున్నట్టు చెప్పారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

పంజాగుట్ట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి, సోమాజిగూడలోని మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి, రమేష్ ఈఎన్‌టీ ఆస్పత్రుల సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మధురానగర్‌లోని సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వివిధ విభాగాల వైద్యులు ఫైజా అఫ్తాబ్, రవి, శ్రీనివాస్, ప్రియాంక చౌదరి, షబ్బీర్, యాసిన్, నిఖిత, అనిల్ కుమార్, విజిత, షాహిద్, అతిక్ నవాజ్ వైద్య సేవలందించారని మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.ప్రతాప్‌రెడ్డి, కోడె సాంబశివరావు తెలిపారు. కార్యక్రమంలో సమితి కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, సత్యనారాయణరాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఖుదీరామ్ బోస్

ఖైరతాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా 18 సంవత్సరాల వయస్సులోనే ఉరికంబం ఎక్కిన మహనీయుడు ఖుదీరామ్ బోస్ నేటి విద్యార్థులందరికీ స్ఫూర్తి అని ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జె.మల్లేష్ అన్నారు. ఖుదీరామ్‌బోస్ వర్ధంతి సందర్భంగా ఆలిండియా డెమోక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా విద్యారంగ సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, స్వాతి, నితీష్, ప్రతిభ, నాగరాజు, వినోద్ పాల్గొన్నారు.

వారాంతాల్లో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్

- 212 మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వారాంతాల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 212 మంది మందుబాబులు పట్టుబడ్డారు. వీరిలో 165 మంది ద్విచక్ర వాహనదారులు, 10 మంది ఆటోడ్రైవర్లు, 24 మంది కారు నడుపుతున్నావారు, ముగ్గురు భారీ వాహనాలను నడుపుతున్నవారు ఉన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో 21 మందికి 200 నుంచి 550 వరకు బీఏసీ కౌంట్ వచ్చింది.

'దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకే వర్గీకరణ'

బంజారాహిల్స్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకే బీజేపీ, మందకృష్ణమాదిగ వర్గీకరణ అంశం తెరమీదకు తీసుకువచ్చారని మాల వెలుగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్ ఆరోపించారు. ఫిలింనగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు మేలు జరగాలనే ఉద్దేశ్యంతో దాదాసాహెబ్ అంబేడ్కర్ రిజర్వేషన్‌ను అమలు చేసేలా రాజ్యాంగాన్ని రచించారన్నారు. నిజంగా ఎస్సీలకు మేలు జరగాలంటే రిజర్వేషన్‌ను పెంచాలే గాని, వర్గీకరణ పేరుతో విడదీయడమేంటని ప్రశ్నించారు. అవగాహన లేకుండా మందకృష్ణ లేవనెత్తిన అంశాన్ని బీజేపీ తన స్వార్థ రాజకీయాలకు వాడుకుంటుందని విమర్శించారు. వర్గీకరణ విషయంలో ప్రభుత్వం, కోర్టులు మరోసారి ఆలోచించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దండు మన్నెం, బలేశ్వరం, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మాదిగల విజయయాత్ర ర్యాలీ

ఖైరతాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరగనున్న మాదిగల విజయయాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఆదివారం ఖైరతాబాద్ బీజేఆర్‌నగర్, ఇందిరానగర్‌బస్తీల మాదిగల సమావేశం అధ్యక్షుడు బొలిగిద్ద కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జీలు ఇనుములు నరసన్న మాదిగ, జంగన్న మాదిగ మాట్లాడారు. సమావేశంలో ప్రతినిధులు ఏడెల నర్సింగ్‌మాదిగ, శివశంకర్, వెంకటేష్, ప్రసాద్, రాజయ్య, వెంకట్, సూరి, జయరాం, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

బోరబండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ సైట్-3కి చెందిన మహ్మద్ ఫర్దీన్‌ఖాన్(24) సోఫాలు తయారు చేస్తాడు. ఆదివారం ఇతడిపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి గొంతు కోశారు. చనిపోయాడని భావించి నిమ్స్‌మే మైదానంలో వదిలేసి పరారయ్యారు. ఇదే సమయంలో కార్మికనగర్ నిమ్స్‌మే మైదానం పక్కన ఉండే వ్యక్తి మైదానంలోకి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఫర్దీన్‌ఖాన్‌ను చూసి 100కు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరిన బోరబండ పోలీసులు బాధితుడు బతికే ఉన్నాడని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ ఎస్.వి శేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు క్లూస్‌టీం, జాగిలాలతో ఆధారాలు సేకరించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్న వ్యక్తుల అరెస్టు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, అరాచకాలకు నిరసనగా సామాజిక సామరస్యత వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రెహ్మత్‌నగర్ గల్లీ నుంచి చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. తంగెళ్లపల్లి లక్ష్మణ్, భరత్‌గౌడ్, గడ్డం శ్రీధర్ తదితరులను అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలిసిన బీజేపీ జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి లంకాల దీపక్‌రెడ్డి ఏసీపీతో మాట్లాడారు. అరెస్ట్ చేసిన వారిని విడిపించారు. కార్యక్రమంలో కుంబాల గంగరాజు, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, కిలారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


దుర్గాభవానీనగర్ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్


నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, తదితరులు


గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు

ఘనంగా శ్రావణ బోనాలు

బంజారాహిల్స్/బేగంపేట/ఖైరతాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గాభవానీనగర్ ఫేజ్-1 బస్తీలోని ఈదమ్మ-ఎల్లమ్మ ఆలయంలో శ్రావణ మాసం తొలి ఆదివారం సందర్భంగా బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బస్తీ మొత్తం ఒకేసారి అమ్మవారికి సామూహికంగా బోనాలు సమర్పించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నేత మామిడి నర్సింగ్‌రావు, వంశీకృష్ణ, బస్తీ అధ్యక్షుడు వేముల జగన్, ఓర్సు శ్రీను, కుమార్, గోపీ, మహేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. బంజారాహిల్స్‌లోని దూద్‌ఖానాబస్తీలోనూ బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి పూజాదికాలు నిర్వహించారు. బేగంపేట డివిజన్ ప్రకాశ్‌నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, నాయకులు విశాల్ సుదం, రమేష్, ఆరుణ్, బాలు, పర్వేజ్, గోవిందరావు పూజలు చేశారు. ఖైరతాబాద్ గాంధీనగర్ ఐమాక్స్ ఎదురుగా ఉన్న గంగమ్మ, ఉప్పలమ్మ ఆలయాల్లో మహిళలు బోనాలతో అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు మహేందర్‌బాబు, చందు, రాజ్‌కుమార్, రవీందర్ పూజలు చేశారు. ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, నిర్వాహకుడు అంజయ్య అతిథులను సత్కరించి భారీ తొట్టెల ఊరేగింపులు నిర్వహించారు.


బంజారాహిల్స్ దూద్‌ఖానాబస్తీలో బోనాల సందర్భంగా పూజాధికాలు నిర్వహించిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి


జూబ్లీహిల్స్ రోడ్డునంబర్. 46 అంబేడ్కర్‌నగర్‌లో జరిగిన బోనాల వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి


డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శుభ్రపరుస్తున్న బీజేపీ నాయకులు

'హర్ ఘర్ తిరంగా అభియాన్'ను విజయవంతం చేయాలి

బంజారాహిల్స్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 13 నుంచి 15 వరకు నిర్వహించనున్న "హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లంకాల దీపక్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమీర్‌పేట నాగార్జుననగర్‌కాలనీలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఈనెల 12న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అమరవీరుల స్మారక విగ్రహాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, పుష్పగుచ్ఛాలు ఉంచి పుష్పాంజలి ఘటించనున్నట్టు తెలిపారు. 13న బీజేవైఎం ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు పోలింగ్ కేంద్రాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అట్లూరి రామకృష్ణ, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కిలారి మనోహర్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు, సీనియర్ నాయకులు దర్శనం నాగేశ్వరావు, జాయింట్ కన్వీనర్ అంతారం శాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లారెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అందరూ దేశభక్తిని చాటాలి

దేశభక్తిని చాటేందుకు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయజెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ఫిలింనగర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాలను ఆయన ఆదివారం శుభ్రం చేశారు. 13న బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ర్యాలీలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

మహనీయుల విగ్రహాల శుద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఖైరతాబాద్/బోరబండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల విగ్రహాలను బీజేపీ నాయకులు శుద్ధి చేశారు. ఖైరతాబాద్ మార్కెట్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని బీజేపీ నగర నాయకుడు పందిళ్ల ప్రసాద్ ఎస్సీ మోర్చా సెంట్రల్ జిల్లా కార్యదర్శి మనేకార్ చంద్రుబాబాతో కలిసి ఆదివారం శుభ్రం చేశారు. ఎస్టీ మోర్చా నాయకుడు లాల్‌హీరా ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాన్ని శుద్ధి చేశారు. కార్యక్రమంలో నాయకులు వైద్యనాథ్, యాదగిరి, సతీష్, పవన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. బోరబండ సైట్-3లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో మధు, డి.లక్ష్మయ్య వెంకటాద్రి, పరమేష్, ధమ్మకుమార్, మధుసూదన్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం : వకుళాభరణం


మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్

ఖైరతాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీసీలు ఐక్యంగా ముందుకెళ్తేనే హక్కులను సాధించుకోగలమని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం లక్డీకాపూల్‌లో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ మేధావులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, కుల సంఘాల ప్రతినిధులు ఏకమై సమష్టిగా ఓ సిద్ధాంతాన్ని రూపొందించి దాని కోసం కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. నర్సింహ యాదవ్ మాట్లాడుతూ బీసీలు హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం శోచనీయమన్నారు. సమావేశానికి అతిథులుగా శాంతికుమార్, కుమార్ హాజరయ్యారు. ఐక్యవేదిక ప్రతినిధులు పీఎన్ చారి, ఆంజనేయులు, వెంకటేష్‌గౌడ్, తుమ్మారు శ్రీరాములు, మారయ్య యాదవ్, శ్రీదేవి, రుక్మిణి, ప్రకాష్‌సింగ్ పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌కాలనీ సంక్షేమ సమితి నూతన కమిటీ


వెంగళరావునగర్ కాలనీ నూతన కమిటీ

పంజాగుట్ట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్‌కాలనీ సంక్షేమ సమితి వార్షిక జనరల్ బాడీ సమావేశం ఆదివారం సమితి కార్యాలయం ఆవరణలో జరిగింది. ఇందులో వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం 2024-2026కు నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల అధికారులు ఎం.ముత్తయ్య, కె.రాజశేఖర్ నిర్ణయించారు. సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా చిలకల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పీహెచ్ఎస్ ప్రసాద్, అర్జున్, ప్రధానకార్యదర్శిగా పి.శౌరిరాజు, కోశాధికారిగా జి.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శిగా డి.ధనుంజయరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉదయభాస్కర్, కార్యవర్గ సభ్యులుగా ఎంవీఆర్ ప్రసాద్, వెంకట్రామ్‌రెడ్డి, సుబ్బారావు, సీహెచ్.శ్రీనివాస్, సునీత, సంజయ్‌రావు, తిరుమలేష్, బాబురావు, శివకుమార్, అజయ్ కుమార్, గౌతమ్, చంద్రశేఖర్, ఎ.శ్రీనివాస్, డి.బాలమణి ఎన్నికయ్యారు. అందరి సహకారంతో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అన్నారు. కాలనీవాసులందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శిబ్దాస్ ఘోష్ ఆలోచనా విధానమే శ్రేయస్కరం

ఖైరతాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శిబ్దాస్ ఘోష్ ఆలోచనా విధానాల్లో పరిష్కారం లభిస్తుందని సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా(ఎస్‌యూసీఐ) కేంద్ర కమిటీ సభ్యులు కె.ఉమ అన్నారు. ఎస్‌యూసీఐ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శిబ్దాస్ ఘోష్ 48వ వర్ధంతి సందర్భంగా సైఫాబాద్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేడు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యలతో దేశం ఇబ్బందులు పడుతోందని అన్నారు. కాలం చెల్లిన పెట్టుబడిదారి వ్యవస్థలో నెలకొన్న సంక్షోభంతో దేశంలో నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, విద్యా, వైద్య రంగాల వ్యాపారీకరణ, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్ మురహరి, రాష్ట్ర నాయకులు తేజ, భరత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగించని దేవుళ్ల ఫొటోలు, విగ్రహాల సేకరణ


స్టాల్ ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ సభ్యులు

సనత్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వినియోగంలేని దేవుళ్ల చిత్రపటాలు, విగ్రహాలు శుభ్రం చేసి దాచడం వల్ల నెగెటివ్ ఎనర్జీ వ్యాపించడం తప్ప ప్రయోజనం ఉండదని ఆర్యవైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ (ఏవీసీఐ) వ్యవస్థాపక చైర్మన్ కేఎస్ఆర్ మూర్తి తెలిపారు. వినియోగంలోలేని దేవుళ్ల చిత్రపటాలు, విగ్రహాలు, ఫొటోలు, క్యాలెండర్లు, పుస్తకాలు సేకరించేందుకు ఏవీసీఐ ఆధ్వర్యంలో ఆదివారం సనత్‌నగర్ హనుమాన్ ఆలయం వద్ద స్టాల్ ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది. ఇంట్లో వినియోగించని దాదాపు 850కి పైగా ఫొటోలు, పుస్తకాలు, క్యాలెండర్లు, పూజాసామాన్లు, విగ్రహాలను స్థానికులు అందజేశారు. సేకరించిన పుస్తకాలు, ఫొటోలు, విగ్రహాలను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నదీ జలాల్లో నిమజ్జనం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏవీసీఐ కమిటీ సభ్యులు సరాఫ్ తులసిగుప్తా, నాగెళ్ల కిరణ్, బీజేపీ నాయకులు లింగంపల్లి నర్సింగరావు, ఆకూరి శ్రీనివాస్‌రావు, ఆకుల మహేష్, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.



కాకాగూడలో బోనంతో వస్తున్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ అనురాధ దంపతులు



అన్నానగర్‌లో అమ్మవారి ఆలయంలో జంపన ప్రతాప్, రాజేష్‌యాదవ్ తదితరులు



బోయిగూడ ఉప్పలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కంటోన్మెంట్‌లో వైభవంగా బోనాలు







అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్న భక్తులు








కళాసీగూడ బస్తీలో బీజేపీ యువ నాయకులు

తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కంటోన్మెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వైభవంగా జరిగింది. 'జై మహాకాళి, అమ్మా బైలెల్లినాదే..' వంటి అమ్మవారి ప్రాశస్త్యాన్ని చాటే పాటలతో కంటోన్మెంట్ పురవీధులు మార్మోగాయి. రసూల్‌పురా, అన్నానగర్, జేపీ.నగర్, కాకాగూడ, కార్ఖానా, మహాత్మనగర్, బాలంరాయి, తాడ్‌బండ్, మడ్‌ఫోర్టులో అమ్మవారి ఆలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో శ్రావణమాస బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. తొట్టెలు, ఫలహార బండ్ల ఊరేగింపు కనుల పండువగా సాగింది. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

సికింద్రాబాద్/మారేడుపల్లి/పద్మారావునగర్/ బోయిన్‌పల్లి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి)



బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు



బాలంరాయిలో పూజలు చేస్తున్న మంద కార్తీక్ మాదిగతో ఎమ్మార్పీఎస్ నాయకులు



మహాత్మానగర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, పాండుయాదవ్



బీజేఆర్‌నగర్ దేవాలయంలో బోనాలతో భక్తులు, నిర్వాహకులు మంగు వెంకయ్య, రాగటి సత్యం మాదిగ

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో గాలి మైసమ్మ దేవాలయం, ఇంద్రానగర్ శ్రీకట్టమైసమ్మ దేవాలయం, వెంగళరావునగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం, ఉప్పలమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల జాతర ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకపూజలు చేశారు.


(సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి)



ఎల్పీజీతో ఇస్త్రీ చేద్దామా?

సమయం, ఖర్చు ఆదా చేయనున్న సరికొత్త ఐరన్ బాక్స్

- బొగ్గుతో శ్రమపడే కార్మికులకు ఊరట
- ఆదాయం పెరుగుదలకు దోహదం
- ఇతర రాష్ట్రాల్లో పెరిగిన వాడకం
- నగరవాసులకు పరిచయం చేసేందుకు రోటరీ క్లబ్ కృషి



ఎర్రగడ్డ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బొగ్గును మండించి.. ఇస్త్రీపెట్టె వేడెక్కే వరకూ వేచి ఉండి, ఇస్త్రీ చేయాలంటే కార్మికులకు శ్రమతో పాటు, సమయం కూడా వృథా అవుతుంది. బొగ్గుతో వచ్చే పొగతో అనారోగ్యానికీ ఆస్కారం ఉంది. వీటికి చెక్ పెడుతూ ఎల్పీజీ ఇస్త్రీపెట్టెలు వాడుకలోకి వస్తున్నాయి. బొగ్గు ఇస్త్రీపెట్టెలో బొగ్గు మండించి వేడెక్కడానికి దాదాపు గంట నుంచి రెండు గంటల సమయం పడుతుంది. ఎల్పీజీలో కేవలం రెండు నిమిషాలకే ఐరన్ బాక్స్ వేడెక్కుతుంది. బొగ్గు ఖరీదు కన్నా ఎల్పీజీ ఖర్చే తక్కువ. దీంతో కార్మికుల ఆదాయం కూడా పెరుగుతుంది. బొగ్గు పొగ వల్ల కార్మికులకు కలిగే దుష్పరిణామాలూ ఉత్పన్నం కావు. బొగ్గుతో ఇస్త్రీ చేసే కార్మికులకు ఉపశమనంగా ఎల్పీజీ ఐరన్ బాక్స్‌లను పరిచయం చేయడానికి రోటరీ క్లబ్ కృషి చేస్తోంది. ఎల్పీజీ ఐరన్ బాక్స్‌తో గల లాభాలను కార్మికులను తెలియజేస్తోంది.



ఎల్పీజీ బాక్స్‌తో ఇస్త్రీ చేస్తున్న కార్మికుడు

ఎన్నో లాభాలు

బొగ్గుల ఇస్త్రీపెట్టె బరువు సుమారు 10.5 కేజీలు ఉంటుంది. కానీ ఎల్పీజీ బాక్స్ 6.5 కేజీలు మాత్రమే. అధిక బరువు ఉండే బొగ్గు ఇస్త్రీపెట్టె వల్ల కార్మికులు చేతి కండరాలు, కీళ్లనొప్పులతో బాధపడతారు. బొగ్గులపెట్టే కిలో బొగ్గుతో ఆరు గంటలు పనిచేస్తే, కిలో ఎల్పీజీతో ఈ ఐరన్ బాక్స్ మూడు రోజుల వరకు పని చేస్తుంది. రోజుకు 8 నుంచి 10 గంటల వరకు కరెంట్ ఐరన్‌బాక్స్‌తో ఇస్త్రీ చేస్తే నెలకు సుమారు రూ.8,000 నుంచి 10,000 వరకు బిల్లు వస్తుంది. కరెంటు బాక్స్‌తో ఒక ప్యాంటు ఇస్త్రీకి మూడు రూపాయలు ఖర్చు రాగా, బొగ్గుల బాక్స్‌తో రూ.1.35 అవుతుంది. ఎల్పీజీతో కేవలం 55 పైసలు మాత్రమే ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. బొగ్గుల ఇస్త్రీపెట్టెతో నెలకు రూ.2,500 ఖర్చు వస్తే, ఎల్పీజీకి కేవలం రూ. 800 మాత్రమే ఖర్చు అవుతుంది. దీంతో కార్మికుడికి సుమారు రూ.1,700 లాభం ఉంటుంది. ఒక్కసారి బొగ్గును మండిస్తే, పని ఉన్నా లేకపోయినా అది కాలిపోతూ ఇంధనం వృథా అవుతుంది. కానీ, గ్యాస్ స్టౌను ఆఫ్ చేసినట్లు ఎల్పీజీని కూడా ఆఫ్ చేసుకోవచ్చు. బొగ్గుల పెట్టె ద్వారా ఉత్పన్నమయ్యే కార్బన్ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతింటాయి. ఎల్పీజీతో కార్బన్ చాలా తక్కువగా విడుదలవుతుంది. కాబట్టి అలాంటి సమస్యలు ఉండవు.

ఎల్పీజీ బాక్స్‌లను వాడుకలోకి తేవడానికి కృషి



బొగ్గు ఇస్త్రీపెట్టెతో కష్టాలు పడుతున్న కార్మికులకు ఊరటగా ఎల్పీజీ ఐరన్ బాక్సులను వాడుకలోకి తేవడానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే చాలా మంది కార్మికులకు ఈ ఐరన్ బాక్స్‌లను అందజేశాం. మహిళా ఇస్త్రీ కార్మికులు 50 మంది కలిసి ముందుకు వస్తే వారికి సబ్సిడీ ద్వారా అందజేస్తాం. వివరాలకు 7729070809 నంబర్(రోటరీ క్లబ్, హైదరాబాద్)ను సంప్రదించవచ్చు.

- ఏ మోహన వంశీ, రోటరీ క్లబ్, జిల్లా అసిస్టెంట్ గవర్నర్

కేవలం రెండు నిమిషాల్లో వేడెక్కుతుంది



బొగ్గుతో ఇస్త్రీపెట్టె వేడెక్కాలంటే రెండు గంటలు వేచి ఉండే వాళ్లం. ఎల్పీజీ ఐరన్ బాక్స్ కేవలం రెండు నిమిషాల్లోనే వేడెక్కుతుంది. సమయం, డబ్బు ఆదా అవుతున్నాయి.

- ధర్మ, పాండురంగ నగర్

మహనీయుల విగ్రహాల శుద్ధి



నేతాజీ విగ్రహాన్ని శుభ్రపరుస్తున్న మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్

బౌద్ధనగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): హర్ గర్ పే తిరంగాలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం బీజేపీ నాయకులు మహనీయుల విగ్రహాలను శుద్ధి చేశారు. వారాసిగూడ చౌరస్తాలో ఉన్న నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ పి.స్వరూపగౌడ్, నాయకులు సాయిదత్తు, సుబ్బారావు, సుశీల తదితరులు శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ సీతాఫల్‌మండి అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహాకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సీతాఫల్‌మండిలో అంబేడ్కర్ విగ్రహం, ఛత్రపతిశివాజీ విగ్రహం, చిలకలగూడలోని గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకట్ల హరి, భాస్కరగిరి, మోహన్ పాల్గొన్నారు.



'ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి' అనే నినాదంతో బోయిన్‌పల్లిలోని వాయునగర్‌లో జాతీయ మలయాళీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీచేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. - బోయిన్‌పల్లి, ఆంధ్రజ్యోతి



సంఘం నాయకులతో నూతన అధ్యక్షుడు మల్లారి సునీల్

వీరభద్రీయ కులసంఘం అధ్యక్షుడిగా సునీల్

బౌద్ధనగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వీరభద్రీయ కులసంఘం పార్శీగుట్ట నూతనకమిటీ అధ్యక్షుడిగా మల్లారి సునీల్ నియమితులయ్యారు. ఆదివారం పార్శీగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎనుకున్నారు. సునీల్, ఇతర సభ్యులతో జాతీయ కమిటీ అధికారప్రతినిధి చెవ్వ రాజయ్య అధ్యక్షుడు మల్లారి ప్రమాణస్వీకారం చేయించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మిట్టపల్లి రాజు, ప్రధానకార్యదర్శిగా మహంకాళి రమేష్, కోశాధికారి మిట్టపల్లి వెంకట్, ముఖ్యసలహాదారులుగా రావుల సమ్మయ్య, లింగయ్య, సుదర్శన్ మల్లారి నాగులు, ఉపాధ్యక్షులుగా మహంకాళి ఉపేందర్, శివకవి రాజు, పొన్నాల రాంచందర్, రావుల సతీష్, మల్లారి లింగమూర్తి, మిట్టపల్లి జగదీష్‌తోపాటు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నియామితులయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మహంకాళి భూపతి, జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లారి అనిల్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కర్నే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన

పద్మారావునగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విశ్వశాంతి, సనాతనధర్మం, దేశప్రగతి, హిందూ మత రక్షణ, ప్రజాసంక్షేమం కోసం ఆదివారం ఉదయం సికింద్రాబాద్, పద్మారావునగర్‌లోని స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో వారాణసికి చెందిన శ్రీస్వామిఅభిషేక్ బ్రహ్మచారి దివ్యాశీస్సులతో శ్రీవిద్యా కోటి కుంకుమార్చన మహాయగాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధరరావు దంపతులు, మాజీ ఎంఎల్‌సీ ఎన్.రామచంద్రరావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాలు సోమ, మంగళ వారాల్లో కూడా కొనసాగుతాయని యువ చేతన జాతీయ సమన్వయకర్త రోహిత్‌సింగ్ తెలిపారు.



పూజలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బోయిన్‌పల్లిలో కోడి పందాలు

- 9 మంది అరెస్టు
- 24 కోడి కత్తులు, 7 సెల్‌ఫోన్లు, రూ.8,290 స్వాధీనం

బోయిన్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా, పోలీసుల కళ్లుకప్పి కోడి పందాలు ఆడుతున్న తొమ్మిది మందిని బోయిన్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్టుచేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి వెస్లీ టీచర్స్ కాలనీలోని వాటర్ ట్యాంకు లైన్‌లో కొందరు వ్యక్తులు కొత్తగా నిర్మాణంలో ఉన్న ప్రాంతంలో కోడిపందాలను ఆడుతున్నారు. ఈ మేరకు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కోడి పందాల శిబిరంపై దాడులు చేసి, ఇప్ప సందీప్(43), నల్లోళ్ల కృష్ణారావు(44), గుంజి ఏడుకొండలరావు(44), పిల్లి లవ్‌రాజు(28), దస్నూరి రాజ్‌కుమార్(37), బెల్లంకొండ నర్సింహ(44), రంగాపురం ఖాజీ(61), సీహెచ్ నాగభూషణం(42), నట్టి వీరబాబు(32)ను పోలీసులు అరెస్టుచేశారు. వీరంతా బోయిన్‌పల్లి, అల్వాల్ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లోని వివిధ ప్రాంతాలకు చెందినవారు. వీరి నుంచి మూడు పందెం కోళ్లు, 24 కోడి కత్తులు, 7సెల్‌ఫోన్లు, రూ.8,290 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. కాగా వీళ్లను ప్రోత్సహించి ఈ ప్రాంతంలో పందాలకు పాల్పడుతున్న వ్యక్తిపై ఆరా తీస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

లలిత కళాసమాఖ్య పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలతో బ్రహ్మశ్రీ చాముండేశ్వర స్వామి

హరిహరకళాభవన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): లలిత కళాసమాఖ్య ఆధ్వర్యంలో సికింద్రాబాద్, హరిహరకళాభవన్‌లో ఆదివారం వివిధ రంగాల్లో నిష్ణాతులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ చాముండేశ్వర స్వామి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం, సంప్రదాయాలను కాపాడుకోవటం అందరి బాధ్యతన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను వెంటనే ఆపి శాంతి నెలకొల్పాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతిష్యం, వాస్తు, ఆధ్యాత్మిక, పౌరోహిత్యం, సామాజిక సేవలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 150 మందిని జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖులు పురస్కారాలను అందుకున్నారు. సమాఖ్య అధ్యక్షుడు మహేంద్రవాడ వెంకటేశ్వర రావు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమంలో బుల్లితెర హీరో అనిల్, విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాజీపేట్‌లో మంచినీళ్ల కోసం దిగితే..

ఈలోగా కదలిన రైలు

వస్తువుల్ని బాధితుడికి అప్పగించిన ఆర్పీఎఫ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మంచినీళ్ల బాటిల్ కోసమని కాజీపేటలో రైలు దిగిన ప్రయాణికుడు, తీరా రైలు కదలడంతో వెంటనే అతను ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సికింద్రాబాద్‌లో తన లగేజీలను బాధితుడికి అప్పగించారు. సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై ఎంవీ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. న్యూఢిల్లీకి చెందిన మంగేష్ భాగే శనివారం న్యూఢిల్లీ నుంచి బెంగళూర్‌కు వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నాడు. ఆదివారం ఉదయం కాజీపేట్ రైల్వే స్టేషన్ వద్ద రైలు ఆగింది. దీంతో మంగేష్ వాటర్ బాటిల్ కోసమని ప్లాట్ ఫాంపైకి దిగి బాటిల్ కొనుక్కునేందుకు స్టాల్ వద్దకు వెళ్లాడు. ఈలోగా రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు కదలడంతో తిరిగి ఎక్కలేకపోయాడు. కాజీపేట్ రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులకు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు రైలు చేరగానే బీ11-61 బెర్తులో ఉన్న రూ.5లక్షల విలువ చేసే వస్తువులకు సంబంధించిన లగేజీలను సికింద్రాబాద్‌లో స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చిన బాధితుడికి ఈ లగేజీని అప్పగించారు.

రైలు ప్రయాణికుడికి

పోగొట్టుకున్న బ్యాగు అందజేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రైలులో బ్యాగు పోగొట్టుకున్న బాధితుడికి ఆర్పీఎఫ్ పోలీసులు దాన్ని తిరిగి అప్పగించారు. నాంపల్లి ఆర్పీఎఫ్ సీఐ కల్పన తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లికి చెందిన మోహిన్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తుండగా తన బ్యాగు కనిపించకపోయింది. దీంతో లింగంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో రైలులోనే తనిఖీలు చేయగా బ్యాగు దొరికింది. దీంతో బ్యాగును ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ప్రయాణికుడికి అప్పగించారు. బ్యాగులో నగదు, ఐడీకార్డులు ఉన్నాయని ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు.

